# కామ్రేడ్ రాగి సుబ్బారావుకు జోహార్లు

సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ నాయకులు కామ్రేడ్ రాగి సుబ్బారావు (76 సం॥లు) 1-5-2024న గుంటూరులో మరణించారు. ఆయన గత పది సంవత్సరాలుగా అనారోగ్యంతో ఉన్నారు. 1970లలో ఆయన తొలుత సిపిఐ సభ్యునిగా ఉంటూ అల్యూమినియం పాత్రల తయారీ కార్మికునిగా పనిచేసే క్రమంలో తరిమెల నాగిరెడ్డి నాయకత్వంలోని విప్లవ కమ్యూనిస్టు కమిటీతో సంబంధాలనేర్పరచుకొని చురుకైన కార్యకర్తగా పనిచేశారు.

1975 నాటి ఎమర్జెన్సీ కాలంలో సంజయ్ గాంధీ గుంటూరు పర్యటనను నిరసిస్తూ పార్టీ ప్రచురించిన కరపత్రాలను పంపిణీ చేసిన సందర్భంగా పోలీసులు ఆయన ఇంటిపై దాడి చేసి కుటుంబ సభ్యులను ఇబ్బందులకు గురి చేశారు. ఎమర్జెన్సీ కాలంలో రహస్యంగా ఉంటూ ఆయన జిల్లాలోని పలు ప్రాంతాలలో కార్యకలాపాలు సాగించారు. తర్వాత కాలంలో కార్మిక సంఘం నాయకునిగా, పార్టీ నాయకునిగా ఆయన సుదీర్ఘకాలం పనిచేశారు.

కామ్రేడ్ రాగి సుబ్బారావుకు సిపిఐ (ఎం-ఎల్) జోహార్లు చెబుతూ, వారి కుటుంబ సభ్యులకు సంతాపాన్ని తెలియజేస్తోంది.

✶ ✶ ✶ ✶ ✶